# ఆమె ముసలిది

[రచనాప్రపంచానికి ఈ రచయిత అవతరణం సరికొత్తఅనే చెప్పాలి. కాని ఆంధ్రభూమిలో ఇంతవరకు ప్రచురితమైన ఈయువకుని రచనలు ఇతనికి శుభప్రదమైన భావివుండడాన్ని సూచిస్తున్నాయి. ఈరచనంలో ఒక ముసలమ్మ ప్రధాన అవలంబనం. ఆ ఆధారంతో ఇందు ప్రస్తరింపబడ్డ భావాలు మనోజ్ఞంగా వున్నాయి. తనకళ్ళయెదట పుట్టినవారికి యవ్వనాన్ని పొదిపిపెట్టిన ఆమె ఎందుకల్లా ముసలితనంతో వాడిపోతూవుంది అని రచయిత ప్రశ్నిస్తున్నాడు. పాఠకుడా! ఆప్రశ్నకు తగు సమాదానం చెప్పగలవా?

—సంపాదకుడు.]

రచయిత:

## సి. యస్. శర్మ,

ఆమె!

మనుమల్ని ముద్దెట్టుకుంటూ, ...కొండమీద నిప్పుల్ని కక్కుతున్న అరుణుణ్ని చూస్తూ...,

ఒంటరిగ గుడ్డి వెన్నెల్లో బెడ్డత్నేరి డబ్బాలో పోసి, నవ్వుతో చప్పుడు చేస్తూ...,

పాడుకుంటూ వుంటుంది.

ఆ పాటలో ప్రతిధ్వనిస్తున్న నిరాశా స్మృతి సానుభూతి హృదయాల్ని కదలించి కరగిస్తూ వుంటుంది.

ఆమె!

అల్లరిచేస్తున్న పిల్లల్ని కసరుతూ చెయ్యెత్తబోతున్న కోడల్ని కళ్ళతో ఆపేసి, ఆపిల్లల్ని హృదయానికి హత్తుకుని, కోడలివైపు జాలిగ చూస్తూ నవ్వుతుంది.

పిల్లలంటే ఆమె కెంత ప్రేమ!

“పిచ్చిది! పిచ్చిది! అని అందరూ హేళన చేస్తారేగాని ఆమెనెవ్వరూ ప్రేమతో చూడరు!

ఆమె మాత్రం లోకాన్ని చూసి జాలిగ, సానుభూతితో నవ్వుతుంది.

ఉండి వుండి తనలో తాను నవ్వుతున్నప్పుడు ఆమె జీవితాన్ని హేళన చేస్తోందా అనిపిస్తుంది.

అల్లా నవ్వుతోన్నప్పుడు, ఆమె మనోవీథిలో ఏవ తీయని గాయాలు నాట్యంచేస్తున్నయో, ఎవరికి తెలుసు!

నిత్య యవ్వనంలో నవ్వుతూ నాట్యాలుచేస్తున్న పువ్వుల్ని, చుక్కల్ని, పాడుతున్న పక్షుల్ని, చూసి తన యవ్వన సౌందర్యాన్ని, ప్రణయ సౌరభ్యాన్ని, జ్ఞప్తికి తెచ్చుకుని, ఆఘ్రాణిస్తూ వుంటుంది.

“తన మనుమలు—పసిప్రాణులు—పెద్దయ్యి, లోకాన్ని రుచిచూస్తారూ! ఈ చిన్ని చిన్ని అవయవాల్లో యవ్వనం అంకురిస్తుందీ!– ప్రేమ తేనియల్ని ఒలికిస్తాయీ!...వీళ్ళూ పాపం! కన్నీరు కార్చి, కార్చి! కృశించిపోతారూ! ఈ అమాయకపు నవ్వుల్ని వర్షిస్తోన్న పిల్లలు! అవమానంలో ప్రాణంలేని నవ్వుల్ని నవ్వుతారా! కాలప్రవాహంలో కలసిపోయి వీరూ మునిగిపోతారూ! ఆఁ! నాచిన్ని మనునులు మునిగిపోతారా!” అని మరీ దగ్గరకు హత్తుకుంటుంది వాళ్ళని. అదిగో! ఆగదిలో పాలు ఇస్తోంది ఓ చిట్టితల్లి! ఆమెకు తనే కదూ జడవేసి, నీళ్లుపోసి, కథలు చెప్తూ తినిపించి, జోలపాడి జోకొట్టేది! ఆమె ఎంత పెద్దదైంది! ఎల్లా ఎదిగింది! పిల్లల తల్లైందీ ఆ చిన్న పిల్ల! అబ్బ! తనవైపుఎందుకల్లా చూస్తుందీ!

దయా, జాలా, లేక అసహ్యమా?

వీళ్ళందర్నీ తనే కదూ ప్రేమతో పోషించింది! యవ్వనసౌందర్యంలో వీళ్ళు మెరిసిపోతోన్నంటే

ఆమె!- వీళ్ళందరిలోనూ యవ్వనాన్ని పొదిపి పెట్టిన ఆమె! ఎందు కల్లా వాడిపోతోంది!

మఱి ఆగోడమీద గడియారం- తనతోటిది!—వేళ తప్పిపోకుండ, గంటగంటకూ ఎల్లా పాడ్తోందో! తనుమాత్రం పాడటంలేదూ! కాని తనపాటలో ప్రాణం, యవ్వనం లేదు! ఆపాట, ఆమెనవ్వు ఆమె జీవితం వసివాళ్ళు వాడాయి.

అవును మరి! చెట్టంత పిల్లడు— తను ప్రేమతో పెంచిన పిల్లడు— తనకు ప్రాణపుష్పమైన పిల్లడు!— తన కళ్ళముందు కూలిపోతే, ఆమె వాడిపోదూ! ఏడ్చి, ఏడ్చి, ఆమె కళ్లు ఎల్లా ఎండిపొయ్యాయో! ఆ ఎండిపోయిన ఎడారికళ్ళల్లో, పండు వెన్నెలను పాడ్తోంటారు, తన పిల్లడి పిల్లలు!

తనలోనిదీపం ఆరిపోతేమాత్రం లోకానికి చీకటా? ఆ సెలయేరూ, పచ్చనిచేలూ, పండువెన్నెలా, పువ్వులూ, పళ్ళూ, పక్షులూ పాడ్తోంటాయికదూ! లోకానికి వెన్నెల్లాంటి పిల్లలు నవ్వుతోంటారు కదూ! లోకంలోని ప్రజలు ఎంత కన్నీరు కార్చినా! ఎన్ని చీకటి రాత్రులు ఆకల్తో మాడిపోయినా, ప్రకృతి అనంతయవ్వనంలో, ప్రణయ సౌందర్యంలో మెరసిపోతూ వుంటుంది కదూ!

రేగిన చింపిరిజుట్టునీ, ముతక కంపుకొట్తోన్న చింకి బట్టల్నీ, తనలో తానునవ్వుకుంటోన్న ఆమెనూ చూసి పిచ్చిది! అని వెక్కిరిస్తో వుంటుంది లోకం!

కాని ఆమె “ఆఁ! పాగల్! మైపాగల్! ఉఁహూ! తుమ్ పాగల్! దునియాపాగల్!...దునియాకఁహాయ ముఝుకో పాగల్! మైక హాతా దునియాపాగల్!... నవ్వుతో పాడుకుంటో...

REGD. TRADE MARK.
MESSRS LAKSHMI & CO.

అఖిలభారత కుష్ఠులోకానికి అందుబడిలోవుండి, ఆరోగ్యసంపద ప్రసాదింపగల

నూతన ఆవిష్కారం......!!

అద్భుతమైన కానుక !!......

ఏకైక ఔషధం

“లెప్పర్ క్యూర్” (రిజిష్టర్డు)

ఖండాంతరవాసులు సైతం సేవించి కీర్తించారు !!

మేహ, కుష్ఠు, చర్మరోగాలు దుల్లగొట్టేది ఇదివక్కటే మందు...!!

బ్రాంచీలు: (1) గాంధినగరం, బెజవాడ.
(2) 144, బ్రాడ్వే. మద్రాసు.
(3) రాణీహాట్, కటకం.

లక్ష్మీ అండ్ కో., (రిజిష్టర్డు)
H.O. వాల్తేరు, ఆర్. యస్. పోస్టు.